ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 19.12.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు హైదరాబాద్ లో రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుల జాతీయ సదస్సును ప్రారంభిస్తారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలో సాంప్రదాయ ఔషధాలపై జరిగే రెండవ WHO గ్లోబల్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో ఈ రోజు పాల్గొంటారు.
3. విద్యా రంగ సవాళ్లను ఎదుర్కొనేందుకు, నాణ్యమైన విద్యను అందరికి సమానంగా అందుబాటులోకి తేవడంలో కృత్రిమ మేధస్సు - AIకి ఎంతో సామర్ధ్యం ఉందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
4. ఐదు టీ20 క్రికెట్ సీరీస్ లో భాగంగా అహ్మదాబాద్‌లో జరిగే చివరి మ్యాచ్ లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి.

--------------------

**PREZ - CONFERENCE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు హైదరాబాద్ లో రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుల జాతీయ సదస్సును ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సదస్సు నగర శివార్లలోని ఫిల్మ్ సిటీలో రెండు రోజుల పాటు జరుగుతుంది. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, UPSC ఛైర్మన్ అజయ్ కుమార్ ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, ప్రవేశపెడుతున్న సంస్కరణలు,

ఆధునిక సాంకేతికత ఉపయోగించటం, రాష్ట్ర కమిషన్లు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వంటి పలు అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు.

**NSD**

--------------------------

**PM-WHO SUMMIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సాంప్రదాయ ఔషధాలపై జరిగే రెండవ WHO గ్లోబల్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మై ఆయుష్ సమగ్ర సేవల పోర్టల్‌తో సహా పలు ఆయుష్ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఆయుష్ ఉత్పత్తులు, సేవల నాణ్యతకు ప్రపంచ ప్రమాణంగా భావించే ఆయుష్ మార్క్ ను కూడా మోదీ ఆవిష్కరిస్తారు. భారతదేశ సాంప్రదాయ ఔషధం అశ్వగంధపై స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేస్తారు. 2021-2025 సంవత్సరాలకు యోగా ప్రచారాభివృద్ధికి అత్యుత్తమ సహకారం అందించిన వారని మోదీ సత్కరిస్తారు.

**NSD**

--------------------------

**PM-SHANTI BILL**

పార్లమెంటు లో శాంతి బిల్లు ఆమోదం పొందడాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ బిల్లు దేశ సాంకేతిక రంగంలో మరింత అభివృద్ధి తీసుకొస్తుందని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చినందుకు పార్లమెంటు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఇది కృత్రిమ మేధస్సును శక్తివంతం చేస్తుందని, ప్రపంచానికి స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తు ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. శాంతి బిల్లు ప్రైవేట్ రంగానికి, యువతకు అనేక అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. భారత్ లో పెట్టుబడులు పెట్టడానికి, ఆవిష్కరణలు చేపట్టడానికి ఇది అనువైన సమయం అని మోదీ అన్నారు.

**NSD**

--------------------------

**SHIVRAJ PRESS CONFERENCE**

లోక్‌సభలో ప్రతిపక్షాల ప్రవర్తన ప్రజాస్వామ్య సమగ్రతను దెబ్బతీసిందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, సీనియర్ బీజేపీ నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్, ఆరోపించారు. న్యూఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్ - జి రామ్ జి బిల్లు 2025పై చర్చ సందర్భంగా ప్రతిపక్షాల తీరును మంత్రి ఖండించారు. గతంలో 100 రోజుల ఉపాధికి హామీ ఉండేదని, ఇప్పుడు ఈ బిల్లు కింద దానిని 125 రోజులకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ఈ పెంపుదలకు మద్దతుగా తగిన నిధులను ప్రతిపాదించామని, మొత్తం ఒక లక్ష 51 వేల 282 కోట్ల రూపాయలలో కేంద్రం వాటా 95 వేల కోట్ల రూపాయలకు పైగా ఉందని ఆయన అన్నారు.

**BYTE – SHIVRAJ**

**NSD**

**-------------------------**

**LS - MSME EXPORT**

2025-26 మధ్యకాలంలో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు తొమ్మిది లక్షల 52 వేల కోట్ల రూపాయల విలువైన MSME ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని ప్రభుత్వం తెలిపింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ... ఈ కాలంలో దేశ ఎగుమతి పనితీరు ఎలక్ట్రానిక్ వస్తువులు, ఔషధాలు, ఇంజనీరింగ్ వస్తువుల నేతృత్వంలోని కీలకమైన అధిక విలువ, సాంకేతికత ఆధారిత రంగాలలో బలమైన ఊపును ప్రతిబింబిస్తుందని తెలియజేశారు.

**NSD**

**---------------------------**

**PRADHAN AI MEET**

విద్యా రంగ సవాళ్లను ఎదుర్కొనేందుకు, నాణ్యమైన విద్యను అందరికి సమానంగా అందుబాటులోకి తేవడంలో కృత్రిమ మేధస్సు - AIకి ఎంతో సామర్థ్యం ఉందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. న్యూఢిల్లీలో బోధన, అభ్యాసంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై సంప్రదింపుల సలహా సంఘం 3వ సమావేశానికి అధ్యక్షత వహించిన

సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.... విద్యార్థుల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో తీర్చిదిద్దడానికి, అభ్యాస ఫలితాలను మెరుగుపరచడానికి, విద్యార్థులు, విద్యావేత్తలకు సాధికారత కల్పించడానికి - ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

ఈ సమావేశంలో జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా విద్యా పర్యావరణ వ్యవస్థలో కృత్రిమ మేధస్సును ఎలా క్రమపద్ధతిలో సమగ్రపరుస్తున్నారో వివరణాత్మక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

**NSD**

**-------------------------**

**PM-ETHIOPIA-REAX**

భారత్, ఇథియోపియా తమ ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి. రెండు దేశాలు ఎనిమిది అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ప్రధామంత్రి మోదీ పర్యటన రెండు దేశాల మధ్య సహకారంలో కొత్త దశను సూచిస్తుందని ఇథియోపియా ప్రభుత్వం విశ్వసిస్తోంది. భారత్ పలు రంగాలలో ఇథియోపియాకు మద్దతును అందిస్తోంది.

**NSD**

**-------------------------**

**RS- FOREST COVER**

దేశంలో అటవీ, వృక్ష సంపద విస్తీర్ణం 8 లక్షల 27 వేల 356 చదరపు కిలోమీటర్లకు పైగా ఉందని పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల కేంద్ర సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 25.17 శాతమని వివరించారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. 2021లో చివరిగా జరిపిన అంచనాతో పోలిస్తే దేశంలో మొత్తం అటవీ, వృక్ష విస్తీర్ణం సుమారు వెయ్యి 446 చదరపు కిలోమీటర్లు పెరిగిందని తాజా భారత అటవీ స్థితిగతుల నివేదిక ఐఎస్ఎఫ్ఆర్ 2023 తెలిపిందన్నారు. దేశంలోని అడవుల రక్షణ, నిర్వహణతో సహా అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు,  కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని మంత్రి చెప్పారు.

**NSD**

-------------------------

**RAILWAY- SPECIAL TRAINS**

క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పడే రద్దీని దృష్టిలో పెట్టుకుని తొమ్మిది జోన్లలో 138 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడపనుంది. ఈ సందర్భంగా 650 ట్రిప్పులను ప్రతిపాదించి ఆమోదించారు. ఇప్పటివరకు 244 ట్రిప్పులను నోటిపై చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పశ్చిమ రైల్వేలో అత్యధికంగా 26 రైళ్లను నడుపుతారు. సెంట్రల్ రైల్వే 18 రైళ్లను, దక్షిణ మధ్య రైల్వే 26 రైళ్లను, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే 12 రైళ్లను నడుపనున్నట్లు తెలిపింది.

**NSD**

-------------------------

**CRICKET-T20 IND VS SA**

ఐదు టీ20 క్రికెట్ మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఐదవది, చివరి మ్యాచ్ ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం అవుతుంది. భారత జట్టు ప్రస్తుతం 2-1 ఆధిక్యంలో ఉంది. బుధవారం లక్నోలోని ఎకానా స్టేడియంలో జరగాల్సిన నాలుగో మ్యాచ్  పొగమంచు కారణంగా రద్దైంది.

**NSD**

-------------------------

**EVE IMD WEATHER**

ఉత్తరప్రదేశ్‌లో ఈరోజు దట్టమైన పొగమంచు కమ్ముకునే అకాశం ఉందని భారత వాతావరణ శాఖ అక్కడ రెడ్ అలర్ట్ జారీ చేసింది. బీహార్, పంజాబ్, హర్యానా, చండీగఢ్ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, భారత ఈశాన్య ప్రాంతాలలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని IMD తెలిపింది. రాబోయే రెండు రోజులు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో చలిగాలులు వీస్తాయని ఆ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**SHUKLA :: JAIRAJ MP-I**
**19.12.2025**

**PREZ - CONFERENCE**

President Droupadi Murmu will inaugurate a two-day National Conference of Chairpersons of State Public Service Commissions (PSC) in Hyderabad this morning. States PSC chairpersons and senior officials from across the country will attend the two-day conference. Telangana Governor Jishnu Dev Varma and Chief Minister Revanth Reddy and UPSC chairman Ajay Kumar will also be present on the occasion.

Telangana Public Service Commission Chairman B. Venkatesham informed that the two-day conference will serve as a platform to bring together the state PSCs and the UPSC to discuss reforms along with the challenges and problems faced in government job recruitment processes. He said the experiences of the state PSCs will be taken into account and a plan will be formulated to overcome the existing hurdles. He said matters like enhancing transparency and accountability in recruitments and completing recruitment processes within the stipulated time period will also be discussed among others.

**M S LAKSHMI/HYDERABAD/MAIL/0625**

**SHUKLA MP-I 19.12.2025**

**PM-WHO SUMMIT**

Prime Minister Narendra Modi will participate in the closing ceremony of Second WHO Global Summit on Traditional Medicine in New Delhi today. On the occasion, the Prime Minister will address the gathering and launch several landmark Ayush initiatives, including My Ayush Integrated Services Portal, a master digital portal for the Ayush sector. He will also unveil the Ayush Mark, which is envisioned as a global benchmark for quality of Ayush products and services.

During the programme, Mr Modi will also release the WHO technical report on training in Yoga and the book From Roots to Global Reach: 11 Years of Transformation in AYUSH. He will release a commemorative postal stamp on Ashwagandha, symbolising the global resonance of India’s traditional medicinal heritage. He will felicitate the recipients of the Prime Minister’s Awards for Outstanding Contribution to the Promotion and Development of Yoga for the years 2021-2025, recognising their sustained dedication to Yoga and its global promotion. These awards reaffirm Yoga as a timeless practice for balance, well-being, and harmony, contributing to

a healthier and stronger New India.

The Prime Minister will also visit the Traditional Medicine Discovery Space, an exhibition showcasing the diversity, depth, and contemporary relevance of traditional medicine knowledge systems from India and across the world.

Jointly organised by the World Health Organization (WHO) and the Ministry of Ayush, the summit is being held from 17 to 19 of this month under the theme Restoring balance: The science and practice of health and well-being at the Bharat Mandapam in New Delhi. The summit has witnessed intensive deliberations among global leaders, policymakers, scientists, practitioners, Indigenous knowledge holders and civil society representatives on advancing equitable, sustainable and evidence-driven health systems.

**CB/PALLAVI/0510**

**SHUKLA MP-I 19.12.2025**

**RAILWAY- SPECIAL TRAINS**

Indian Railways will run 138 special trains across nine zones to manage the surge of passengers during Christmas and New Year. These trains have been planned, with 650 trips proposed and approved. Ministry of Railways said that so far 244 trips have been notified. Western Railway has the highest share with 26 trains, Central Railway is operating 18 trains, while South Central Railway has planned 26 trains and South East Central Railway is having 12 trains during this time to meet the festive rush. The Ministry said that by running these special trains, the Railways is providing additional capacity, comfort, and convenience, helping passengers celebrate Christmas and New Year 2026 without any hassle.

**CB/ARZOO/BHANU/0515**

**SHUKLA MP-II 19.12.2025**

**CRICKET-T20 IND VS SA**

In men’s cricket, the fifth and final T20 International between India and South Africa will be played at Narendra Modi Stadium in Ahmedabad today. The match is scheduled to start at 7 PM.

India, led by Suryakumar Yadav, currently hold a 2-1 lead and will look to seal the series against the Proteas.

Wednesday’s fourth T20 at Ekana Stadium in Lucknow was

abandoned due to extreme fog.

**CB/BAIG/CB/NET/0500**

**SHUKLA** **MP-II**
**19.12.2025**

**PM-ETHIOPIA-REAX (FOR SAVERE & PARIKARMA)**

India and Ethiopia have elevated their bilateral ties to Strategic Partnership level during Prime Minister Narendra Modi's visit to the African nation on Tuesday and Wednesday. The two countries have signed eight MoUs/agreements. Ethiopian government believes that PM Modi's visit marks a new phase of cooperation between the two countries. A report from our correspondent:

**(V/C)**

**"*India have been giving it's support to Ethiopia in many sectors. Now after the visit of Prime Minister Narendra Modi to the nation, and the signing of many aggreements, Ethiopian people are expecting this support to increase manifold in various sectors in the coming days.***

***Talking to Akashwani News, Dr. Eregogie Tesefaye Minister of Women and Social Affairs of the Federal Democratic Republic of Ethiopia said that the agreements signed during PM Modi's visit are going to help a lot to the women of her country."***

**( S/B --- Dr. Eregogie Tesefaye )**

Talking to Akashwani News, Mayur Surtakant Kothari, the prominent personality of India diaspora here in Ethiopia said that Indians in Ethiopia are also very happy and feel proud after the successful visit of PM Modi.

**( S/B - Mayur Surtakant Kothari )**

There was tremendous enthusiasm among the people of Ethiopia during the visit of Prime Minister Narendra Modi and the relations between the two nations are expected to reach new heights.

**CB/SUSHIL CHANDRA TIWARI/ADDIS ABABA/MAIL/0457**

**SHUKLA MP-I**
**19.12.2025**
**PM-SHANTI BILL**

Prime Minister Narendra Modi has welcomed the passage of the Sustainable Harnessing and Advancement of Nuclear Energy for Transforming India (SHANTI) Bill. In a social media post, Mr Modi described it as a transformational moment for India's technology landscape. Expressing gratitude to Members of Parliament for supporting the Bill, the Prime Minister said, it will safely power Artificial Intelligence, enable green manufacturing and deliver a decisive boost to a clean-energy future for the country and the world. Mr Modi also noted that the SHANTI Bill will also open numerous opportunities for the private sector and the youth. He added that this is the ideal time to invest, innovate and build in India.

**CB/SAKLEN/0437**

**SHUKLA MP-I**
**19.12.2025**
**PRADHAN AI MEET**

Union Education Minister Dharmendra Pradhan has said that Artificial intelligence, AI has the potential to address challenges in education, particularly towards making quality education more inclusive, accessible and equitable. Mr. Pradhan said this while chairing the 3rd meeting of the Consultative Committee on the Use of Artificial Intelligence in Teaching and Learning in New Delhi. The Education Minister emphasised that the government is committed to make learning student-centric and personalised, improve learning outcomes, and empower students and educators.

During the meeting, detailed presentations were made on how Artificial Intelligence is being systematically integrated across the education ecosystem in alignment with the National Education Policy 2020.

**CB/ARZOO/SAUMYA/0324**

**RS-G RAM G BILL**

Parliament has passed the Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin): Viksit Bharat - G RAM G Bill, 2025, with the Rajya Sabha approving it last night. The Lok Sabha passed the Bill earlier yesterday.

The Bill seeks to establish a rural development framework aligned with the national vision of Viksit Bharat @2047. Under the legislation, a statutory guarantee of 125 days of wage employment will be provided in every financial year to every rural household whose adult members volunteer to undertake unskilled manual work. The fund-sharing pattern between the Central and State governments will be 60:40 for all states, except the North-Eastern and Himalayan states, where the sharing arrangement will be 90:10. The State governments will continue to pay unemployment allowance and compensation.

**(S/B - SHIVRAJ SINGH)**

**GAURAV EP-I 18.12.2025**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red alert for dense to very dense fog conditions over Uttar Pradesh tomorrow. IMD said that similar conditions will also prevail over Bihar, Punjab, Haryana, Chandigarh and Uttarakhand, Himachal Pradesh, Jharkhand and North-eastern parts of India. The Met Department has forecast Cold wave conditions to prevail over Uttar Pradesh and Uttarakhand for the next two days. The air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 387 as of 7 PM today.

**<><>SAUMYA/DRISHTI/2014 HRS**